# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

గురువారం 30, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :303 | పేజీలు :06


## అదృష్టంగా భావిస్తున్నా



- భక్తి భావంతో చేసిన సేవకు ఫలితంగా రెండోసారి ఛాన్స్
- పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు
- నేడు సన్మాన కార్యక్రమం

03

## కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపండి

- రైల్వే స్టేషన్ సమీపంలో ఖాళీ ఎకరం భూమిని కేటాయించండి



- డీఆర్ఎంకు ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కావ్య వినతి
- సానుకూలంగా స్పందించిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్

## బండరాళ్లు పడి తల్లీకూతుళ్లు మృతి

- మరో ఐదుగురికి తీవ్ర గాయాలు
- ఉపాధి హామీ పనుల్లో అపశృతి
- హుస్నాబాద్ మండలం గోవర్ధనగిరిలో ఘటన
- మంత్రులు సీతక్క సురేఖ, పొన్నం దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

04

## పార్లమెంట్‌లో 16 బిల్లులు

- రేపటి నుంచి సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

04



# అంతా నా ఇష్టం!

02

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి వద్ద పీఎస్ గా విధులు

- కొద్ది నెలల క్రితం భూపాలపల్లి జిల్లా డీఎస్ఓగా నియామకం
- గతంలో మాదిరిగానే హవా కొనసాగింపు
- నిబంధనలు పక్కనపెట్టి కీలక నిర్ణయాలు
- డిపాల్టర్ మిల్లుకు ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం అలాట్ మెంట్
- ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేని రైస్ మిల్లులపై చర్యలు నిల్
- జిల్లాలో చర్చనీయాంశమైన డీఎస్ఓ శైలి

పౌరసరఫరాల శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారి (డీఎస్ఓ) వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు తావిస్తోంది. విధి నిర్వహణలో అంతా నా ఇష్టం అనే రీతిలో ఆయన ముందుకు వెళుతున్నట్లు కనపడుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గంగుల కమలాకర్ వద్ద పీఎస్ గా పనిచేసిన ఈయన డీఎస్ఓగా ఇక్కడ తన ప్రత్యేకత చాటుతున్నారు. గతంలో పౌరసరఫరాల మంత్రి వద్ద పనిచేసిన నాకు శాఖలో అంతా తెలుసనే రీతిలో ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో డిపాల్టర్ జాబితాలో ఉన్న ఓ రైస్ మిల్లుకు ఈయన ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కేటాయింపు జరపటం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. అంతేకాదు ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేని రైస్ మిల్లుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోపోతుండటమూ జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

- అక్షరదర్బార్, భూపాలపల్లి

## రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక ఎన్నికలు

- కుల గణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- అధిష్టానానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా..
- పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్

03

హసన్‌పర్తి మండలం చింతగట్టులో కోట్లాది రూపాయల విలువైన భూమిని అప్పనంగా కాజేసిన వైనం కలకలం రేపుతోంది. పక్కా ప్లాన్ ప్రకారం కొందరు ముఠాగా ఏర్పడి నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. రెవెన్యూశాఖలోని కొందరు కీలక అధికారులు, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని ఉద్యోగులు ఈ దందాకు సహకరించినట్లు స్పష్టమవుతోంది. సమాచార హక్కు చట్టం ద్వారా సర్వే నంబర్ 64\ఏలో అసలేం జరిగిందనే విషయం తెలుసుకోగా తీగలాగితే డొంక కదిలిన చందంగా పలు సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అంతేగాక.. అక్రమార్కుల భూబాగోతం అక్షరదర్బార్ చేతికి చిక్కింది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- చింతగట్టులో భూమాయ !
- యజమాని సంతకం ఫోర్జరీ
- ఫేక్ డాక్యుమెంట్లతో అక్రమ రిజిస్ట్రేషన్లు
- కేటుగాళ్లకు ఉన్నతాధికారుల సహకారం !
- ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్‌కు ఆమ్యామ్యాలు !
- ఆక్రమించిన స్థలంలో దర్జాగా నిర్మాణాలు
- ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం గజం రూ. 20 వేలపైనే..

03





# తెగించిండ్రు !

గురువారం
30.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# అంతా నా ఇష్టం!

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి వద్ద పీఎస్ గా విధులు
- కొద్ది నెలల క్రితం భూపాలపల్లి జిల్లా డీఎస్ఓగా నియామకం
- గతంలో మాదిరిగానే హవా కొనసాగింపు
- నిబంధనలు పక్కనపెట్టి కీలక నిర్ణయాలు
- డిపాల్టర్ మిల్లుకు ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం అలాట్ మెంట్
- ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేని రైస్ మిల్లులపై చర్యలు నిల్
- జిల్లాలో చర్చనీయాంశమైన డీఎస్ఓ శైలి



అక్షరదర్బార్, భూపాలపల్లి : పౌరసరఫరాల శాఖ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధికారి (డీఎస్ఓ) వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు తావిస్తోంది. విధి నిర్వహణలో అంతా నా ఇష్టం అనే రీతిలో ఆయన ముందుకు వెళు తున్నట్లు కనపడుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన గంగుల కమలాకర్ వద్ద పీఎస్ గా పనిచేసిన ఈయన డీఎస్ఓగా ఇక్కడ తన ప్రత్యేకత చాటుతున్నారు. గతంలో పౌరసరఫరాల మంత్రి వద్ద పనిచేసిన నాకు శాఖలో అంతా తెలుసనే రీతిలో ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో డిపాల్టర్ జాబితాలో ఉన్న ఓ రైస్ మిల్లుకు ఈయన ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కేటాయింపు జరపటం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశ మైంది. అంతేకాదు ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేని రైస్ మిల్లుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకో పోతుండటమూ జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

## - డిపాల్టర్ కు ధాన్యం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల వద్ద ఉన్న మేఘన రైస్ మిల్ కు గత సంవత్సరం పౌరసరఫరాల శాఖ సీఎంఆర్ కోసం 2602 టన్నుల ఖరీఫ్ ధాన్యాన్ని కేటాయించింది. దీన్ని మిల్లింగ్ చేసి ఈ రైస్ మిల్లు యజమాని ప్రభుత్వానికి 1743 టన్నుల సీఎంఆర్ అంటే 60 ఏసీకేల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది. ఇందులో 1473 టన్నులు అంటే 51 ఏసీకేలు మాత్రమే సీఎంఆర్ డెలివరీ చేశారు. ఇంకా 270 టన్నులు అంటే 9 ఏసీకేల సీఎంఆర్ డెలివరీ చేయాల్సి ఉంది. అయితే ఈ తొమ్మిది ఏసీకేల సీఎంఆర్ కు సంబంధించిన ధాన్యం నిలువలు మేఘన రైస్ మిల్లులో లేవని కొద్ది నెలల క్రితం అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు అప్పట్లో అధికా రులు మేఘన రైస్ మిల్ నిర్వాహకులకు నోటీస్ ఇచ్చినట్లు సమాచారం. తర్వాత చర్యలు తీసుకోవాల్సి ఉండగా ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం డిపాల్టర్ గా ఉన్న మేఘన రైస్ మిల్లుకు ఇటీవల కేటాయించేందుకు నిర్ణయం జరిగింది. ఇందులో డీఎస్ఓ కీలకంగా వ్యవహరించినట్లు తెలిసింది. దీంతో డిపాల్టర్ గా ఉన్న మేఘన రైస్ మిల్ కు కొద్ది రోజుల నుంచి ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం చేరుకుం టుంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం మాయమైన మిల్లుకు తిరిగి అధికారులు సర్కార్ ధాన్యాన్ని దింపు తుండటం గమనార్హం.

## - చర్యలపై బుకాయింపు

గత సంవత్సరం రైస్ మిల్లులకు కేటాయించిన ఖరీఫ్ ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీకి ప్రభుత్వం ముందుగా నిర్దేశించిన తుది గడువు గత డిసెంబర్ 15తో ముగిసింది. ఆ తర్వాత ఈ నెల 25న ప్రస్తుత జనవరి 31వ తేదీ వరకు ఆ గడువును పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. అయితే ఈ ఉత్తర్వులు వెలవడటానికి ముందే ఒడితలలోని మేఘన రైస్ మిల్లుకు ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కేటాయిం పులు జరగటం విశేషం. జనవరి 31వ తేదీ వరకు సీఎంఆర్ డెలివరీ గడువును ప్రభుత్వం పొడిగించినం దున మేఘన రైస్ మిల్లకు ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కేటా యించడం జరిగిందని, ఆ రైస్ మిల్లు నిర్వాహకులు సుమారు 85 శాతం సీఎంఆర్ డెలివరీ చేశారని డీఎస్ఓ సమర్థించుకుంటుండటం విమర్శలకు తావిస్తుంది. మేఘన రైస్ మిల్లుకు కేటాయింపుల జరిగిన తర్వాత వెలువడిన గడువు పొడిగింపు ఉత్తర్వులు రాకపోతే ఆయన ఏమి చెప్పే వారనేది ఇప్పుడు చర్చనీయమైంది. అంతేకాదు ప్రభుత్వ ధాన్యం నిల్వలు లేవని తేలిన రేగొండ మండలం బాగిర్తిపేట, రేగొండలోని రైస్ మిల్లుల నిర్వాహకులపై చర్యలు తీసు కోవాల్సిన డీఎస్ఓ ఆ దిశగా కదలకపోతుండటంపై అనుమానాలు ముసురుకున్నట్లు తెలిసింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో హవా సాగించిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే రీతిలో హవా కొనసాగిస్తాననే తరహాలో వ్యవహరిస్తుండటంపై జిల్లాలో తీవ్ర చర్చ జరుగుతోంది.

రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

# గీత కార్మికుడికి గాయాలు

అక్షర దర్బార్,తొర్రూరు : తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలం లోని సోమారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...సోమారం గ్రామానికి చెందిన రావుల దామోదర్ గౌడ్ కల్లుగీత వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ పడడంతో దామోదర్ ఎడమ కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# అదృష్టంగా భావిస్తున్నా..

- భక్తితో చేసిన సేవకు ఫలితంగా రెండోసారి ఛాన్స్
- శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు
- రేపు సన్మాన కార్యక్రమం



అక్షరదర్బార్, పరకాల: రెండోసారి తాను పరకాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా నియామకం కావటం అదృష్టంగా భావిస్తున్నట్లు పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు అన్నారు. ఆలయ భక్తులకు ఆధ్యాత్మిక భక్తి భావంతో చేసిన సేవకు ఫలితంగా రెండోసారి కూడా భగవంతుడు తనకు చైర్మన్ గా అవకాశం కల్పించారని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కొలుగూరి రాజేశ్వర్ రావు చైర్మన్ గా కొద్ది రోజుల క్రితం పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకం జరిగిన విషయం తెలిసిందే. బాధ్యతల స్వీకరణను పురస్కరించుకొని చైర్మన్ సహా ధర్మకర్తల మండలి సభ్యులకు శుక్రవారం పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆవర ణలో సన్మాన కార్యక్రమం జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు 'అక్షరదర్బార్' తో మాట్లాడుతూ గతంలో నాలుగేళ్లపాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా పనిచేసినట్లు తెలిపారు. తాను చైర్మన్ గా నియామకమైనందుకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి రాజేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి..

## టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి

అక్షర దర్బార్, హనుమకొండ: జర్నలిస్టుల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి తెలిపారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐజేయూ 2025 డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యద ర్శి బొల్లారం సదయ్య, జాతీయ నాయకులు దాసరి కృ ష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు గాడేపల్లి మధు, కంకణాల సం తోష్, గడ్డం కేశవమూర్తి, వల్లాల వెంకటరమణ, తోట సు ధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు. ఇసి మెం బర్లు పల్లె రామారావు, ఓదెలు, గన్ను సంతోష్, రాజేంద ర్, నయీమ్ భాష, తాళ్ల రవి పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

అక్షర దర్బార్, చెన్నూర్: చెన్నూరు మండలంలోని అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్ వాడి సమస్యలు పరిష్కరించా లని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అంగన్వాడీ టీచర్లకు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి గురువారం అందజే శారు. కార్యక్రమంలో బోడంకి చందు సిఐటియూ నాయకులు శారద, ప్రవీణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం ఆరోగ్యానికి దివ్య ఔషధం


## - హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ రమణ




అక్షర దర్బార్ మల్హార్ : ప్రతి మనిషి వివిధ రకాల ఆలో చనలతో నిత్యం సతమతమవుతారని, వాటి ద్వారా మానసిక శారీరక రుగ్మతలు తయారవుతాయని, వాటిని పారద్రోలేందుకు యోగ ధ్యానాలు దివ్య ఔషధంగా పనిచేస్తాయని హాట్ ఫుల్ నెస్ జోనల్ కోఆ ర్డినేటర్ తీగల వెంకటరమణ అన్నారు. మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామంలో మూడు రోజులపాటు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ చెరుకుపల్లి రవీందర్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా వెంకటరమణ హాజరై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శరీరానికి ఉపకరిస్తే ధ్యానం మనసును శుద్ధి చేస్తుందని అన్నారు. ఒత్తిడిలను జయించడం కోసం ధ్యానం ఎంతో సహాయపడుతుం దని తెలిపారు. కార్యక్రమంలో నోడల్ కో ఆర్డినేటర్ బొంగాని లక్ష్మణ్, భూపాలపల్లి సెంటర్ కోఆర్డినేటర్ చెరుకుపల్లి మాధవి, సాధకులు విష్ణు, అరుణ్, గంగా ధరచారి, మాధవరెడ్డి, నరేష్, శ్రీనివాస్, సమ్మయ్య ,మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మట్ట సుజాత–రాజు కుమార్తె రిక్తిక శుభకార్యానికి ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి. దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నరసింగారావు , నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు





# తెగించిండ్రు!

## చింతగట్టులో భూమాయ !

- యజమాని సంతకం ఫోర్జరీ
- ఫేక్ డాక్యుమెంట్లతో అక్రమ రిజిస్ట్రేషన్లు
- కేటుగాళ్లకు ఉన్నతాధికారుల సహకారం !
- ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్‌కు ఆమ్యామ్యాలు !
- ఆక్రమించిన స్థలంలో దర్జాగా నిర్మాణాలు
- ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం గజం రూ. 20 వేలపైనే..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: హసన్‌పర్తి మండలం చింతగట్టులో కోట్లాది రూపాయల విలువైన భూమిని అప్పనంగా కాజేసిన వైనం కలకలం రేపుతోంది. పక్కా ప్లాన్ ప్రకారం కొందరు ముఠాగా ఏర్పడి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. రెవెన్యూశాఖలోని కొందరు కీలక అధికారులు, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని ఉద్యోగులు ఈ దందాకు సహకరించినట్లు స్పష్టమవుతోంది. సమాచార హక్కు చట్టం ద్వారా సర్వే నంబర్ 64\ఏలో అసలేం జరిగిందనే విషయం తెలుసుకోగా తీగలాగితే డొంక కదిలిన చందంగా పలు సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అంతేగాక.. అక్రమార్కుల భూబాగోతం అక్షరదర్బార్ చేతికి చిక్కింది.

### అసలేం జరిగింది..

హసన్‌పర్తి మండలం చింతగట్టులోని జాతీయ రహదారి పక్కన సుమారు ముప్పై ఏండ్ల కింద పోలంపల్లి వారసుల నుంచి 1994లో ఓవ్యక్తి భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని తర్వాత ప్లాట్లు చేసినట్లు సమాచారం. యజమాని స్థానికంగా లేకపోవడం, తిరిగిరాడని గ్రహించిన కొందరు అక్రమార్కులు ఆ భూమిపై కన్నేసి కొల్లగొట్టేందుకు పథకం రచించారు. ఇందులో భాగంగా తప్పుడు పత్రాలు సృష్టించి, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి 2007లో దర్జాగా ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. అంతేగాక.. ఆక్రమించిన స్థలంలోనే నిర్మాణాలు కూడా చేపట్టడం గమనార్హం. ఈ చీకటి దందాకు అప్పటి ఆర్డీవో స్థాయి అధికారితోపాటు సబ్ రిజిస్ట్రార్ కూడా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఇక్కడ గజం ధర ప్రస్తుతం మార్కెట్ రేటు ప్రకారం రూ. 20 వేలకుపైనే ఉంది.

### బయట పడిందిలా..

1994లో పోలంపల్లి వారసుల నుంచి ప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తి ఫైల్ నంబర్ 294\94 ద్వారా 64\ఏలో ఎకరం 25 గుంటలు, 65\బీలో ఎకరం 25 గుంటలు మొత్తం 3 ఎకరాల 10 గుంటలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. 64\ఏ, 64\బీ సర్వే నంబర్లలో ఎలాంటి భూమి లేకపోయినప్పటికీ అదే సర్వే నంబర్ 64\ఏలో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి జమ్మికుంట ప్రాంతానికి చెందిన ఓ వ్యాపారితోపాటు మరి కొందరు స్థానికులు ఈ భూమిని ఆక్రమించుకున్నారని సమాచారం. కొత్తగా డాక్యుమెంట్ సృష్టించి జమ్మికుంట ప్రాంతానికి చెందిన వ్యాపారి 269 గజాలు అక్రమంగా కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రసాద్‌రెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని మరికొందరు ముఠాగా ఏర్పడి ఆక్రమించినట్లు తెలుస్తోంది. ప్రసాద్‌రెడ్డి విదేశాల్లో స్థిరపడటంతో తిరిగి రాడని భావించిన కేటుగాళ్లు ఈ దందాకు తెరలేపినట్లు సమాచారం. కేటుగాళ్లు ఆక్రమించిన స్థలాలపై మరిన్ని వివరాలు

రేపటి సంచికలో..



రైల్వే మేనేజర్ తో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

## కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపండి

- రైల్వే స్టేషన్ సమీపంలో ఖాళీ ఎకరం భూమిని కేటాయించండి
- డీఆర్ఎంకు ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కావ్య వినతి

అక్షరదర్బార్, కాజీపేట: కాజీపేట ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి ఇటీవల స్థల పరిశీలన చేశామని, కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీగా ఉన్న ఎకరం రైల్వే భూమిని ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య కోరారు. ఈమేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఏడీఆర్ఎం, కలెక్టర్, మున్సిపల్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించామని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

రిజర్వేషన్ల పెంపు తర్వాతే

## స్థానిక ఎన్నికలు

- కుల గణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- అధిష్టానానికి ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా..
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



అక్షరదర్బార్, హైదరాబాద్: రిజర్వేషన్ల పెంపు తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలుంటాయని పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పష్టంచేశారు. కుల గణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను హైకమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ప్రకటిస్తామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. క్షేత్రస్థాయిలో కొందరు అధికారుల వల్లే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందడంలేదని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.



మాట్లాడుతున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## 420 హామీల అమలెప్పుడు ?

- మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతులు

అక్షరదర్బార్, హన్మకొండ: కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తయ్యాయని, మరి హామీలు ఎప్పుడు అమలు చేస్తారని మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ పెట్రోల్ పంపు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించామన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన కోతల, ఎగవేతల, ఎదురుచూపుల పాలన అని ఎద్దేవ చేశారు. రైతు కూలీలకు రూ. 12 వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.

### బీఆర్ఎస్ లో చేరికలు

వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో గురువారం చేరారు. వారికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ సమక్షంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు.

### హామీల అమలులో విఫలం : నరేందర్

వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి కాంగ్రెస్ పాలనపై వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



బాపుఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సురేఖ

# జాతిపితకు ఘన నివాళి

- బాపూఘాట్ లో మంత్రి కొండా సురేఖ పుష్పాంజలి
- ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతల నివాళి

అక్షరదర్బార్, వరంగల్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్ హౌజ్‌లోని బాపూఘాట్‌లో మంత్రి కొండా సురేఖ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ప్రార్థన, అభ్యర్థన, నిరసన అనే మహాయుధాలతో బ్రిటీష్ వారిని తరిమికొట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహా నాయకుడు గాంధీజీ అని సురేఖ అన్నారు.

## హన్మకొండలో..

హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.అదేవిధంగా వరంగల్ కాశీబుగ్గ శివాలయం గుడి వద్ద గల గాంధీ విగ్రహానికి ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాళులర్పించారు.

# ఎక్స్ ట్రా బకెట్లు బంద్!

- ఇసుక క్వారీల్లో మైనింగ్, టీజీఎండీసీ అధికారుల ఆకస్మిక తనిఖీలు
- క్వారీల్లో సమాచారం సేకరించిన అధికారులు
- ఎక్స్ ట్రా బకెట్ల దందా బంద్
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, కాటారం:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో గురువారం నుండి పాసింగ్ లోడింగ్ చేస్తున్నారు. క్వారీల్లో ఎక్స్ ట్రా లోడ్,లోడింగ్ ఛార్జ్,కాంట్రాక్టర్ల దౌర్జన్యాలపై అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు వెలువడించిన నేపథ్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీంతో ఆయా క్వారీల్లో కొనసాగుతున్న ఎక్స్ ట్రా బకెట్, ఓవర్ లోడ్ ఛార్జ్ ల పేరుతో నడుస్తున్న దందా ఇక బంద్ అయ్యింది.గురువారం ఉదయాన్నే క్వారీల్లోకి చేరుకున్న మైనింగ్,టీజీఎండీసీ అధికారులు క్వారీల్లో సంయుక్తంగా కలియ తిరిగుతూ తనిఖీలు చేపట్టారు. లోడింగ్ జరిగే ప్రక్రియను పరిశీలించి పలు వివరాలను సేకరించారు. ఇసుకను తీసే ప్రాంతం నుండి లోడింగ్ పాయింట్ వరకు వారి విధానంలో వివరాలను నమోదు చేసుకుని పలు సూచనలు అందించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి క్వారీలు నిర్వహించుకునేలా టీజీఎండీసీ సిబ్బంది నడుచుకోవాలని అధికారులు సూచించారు. రోజు మొత్తం క్వారీల్లోనే గడిపిన అధికారులు ఇక నుండి నిబంధనలు కఠినాత్మకంగా ఉంటాయని ఇసుక విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లుగా తెలుస్తోంది.

## - పాసింగ్ మూన్నాళ్ల ముచ్చటేనా..?

ఇసుక క్వారీల్లో పాసింగ్ లోడింగ్ మూన్నాళ్ల ముచ్చటేనా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఏదైనా మీడియాలో వచ్చినప్పుడు మాత్రమే మైనింగ్, టీజీఎండీసీ అధికారులు వచ్చి హడావిడి చేస్తారని ఆ తర్వాత వారికీ అంతా 'మామూల్లే'నని అక్కడి ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. రెండూ లేదా మూడు రోజులు మాత్రమే పాసింగ్ లోడ్ ను కొనసాగిస్తారని ఆ తర్వాత కాంట్రాక్టర్లు తమ ఎక్స్ ట్రా బకెట్ల పద్ధతులను అవలంబించడం స్టార్ట్ చేస్తారని పలువురు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇసారైనా మైనింగ్, టీజీఎండీసీ తనిఖీలు చేసిన నేపథ్యంలో ఇసుక క్వారీల్లో స్యాండ్ మాఫియాకు ఫుల్ స్టాప్ పడుతుందా అనే సందేహాలు అందరిలో మెదలాడుతున్నాయి.




# మాదిగల శక్తిని సమాజానికి చాటి చెప్పాలి

## - ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ బుర్రి సతీష్ మాదిగ



మాట్లాడుతున్న బుర్రి సతీష్ మాదిగ

అక్షర దర్బార్, చెన్నూర్: ఫిబ్రవరి 3న చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్వహించబోయే మినీ వెయ్యి గొంతులు, వంద డప్పులు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ బుర్రి సతీష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య ఆధ్వర్యంలో బహుజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ కల్వల శరత్ మాదిగ, జిల్లా బీఆర్ఎస్ నాయకుడు కలగూర రాజ్ కుమార్ తో కలిసి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, మంత్రి పదవి కోసం, తన స్వలాభాల కోసం మాల సోదరులను అడ్డు పెట్టుకొని ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ను రాజకీయంగా బొందపెట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3న చెన్నూరుకు వస్తున్నారని పేర్కొన్నారు. వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో చెన్నూరుకు ఒరిగిందేమి లేదని, ఎస్సీ వర్గీకరణను ఆపే కుట్రలు చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వివేక్ బండరాన్ని బయట పెట్టి ఫిబ్రవరి 3న రాష్ట్రానికి, ఫిబ్రవరి 7న దేశానికి మాదిగల శక్తిని చాటి చెప్పేలా ప్రతీ మాదిగ బిడ్డ తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మంత్రి మల్లేష్ మాదిగ, చెన్నూరు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ, రాసపాక మల్లేష్ మాదిగ, మంతెన మల్లేష్ మాదిగ, శంకర్ వర్మ, గాలిపెల్లి సత్యనారాయణ మాదిగ, మద్దికాల సత్తి మాదిగ, ఎలుకటూరి రవీందర్ మాదిగ, మంద రవి మాదిగ, తగరం శ్రీనివాస్ మాదిగ, రామగిరి రాము మాదిగ, మెట్టూరి ప్రశాంత్ మాదిగ పాల్గొన్నారు.

# బండరాళ్లు పడి తల్లీకూతుళ్లు మృతి

- మరో ఐదుగురికి తీవ్ర గాయాలు
- ఉపాధి హామీ పనుల్లో అపశృతి
- హుస్నాబాద్ మండలం గోవర్ధనగిరిలో ఘటన
- మంత్రులు సీతక్క, సురేఖ, పొన్నం దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అక్షరదర్బార్, సిద్దిపేట: ఉపాధి హామీ పనుల్లో అపశృతి చోటుచేసుకుంది. బండరాళ్లు మీద పడి ఇద్దరు ఉపాధి హామీ కూలీలు దుర్మరణం పాలవ్వగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఈ విషాద ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గుట్ట మీద ఉపాధిహామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఒకే కుటుంబానికి చెందిన తల్లీ, కూతురు దుర్మరణం పాలయ్యారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రుల సంతాపం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని గోవర్ధనగిరిలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు ప్రమాదవశాత్తు మరణించడంతోపాటు పలువురు గాయపడంపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సిద్దిపేట కలెక్టర్ మను చౌదరితో ఫోన్లో మాట్లాడి, దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద నిబంధనల ప్రకారం కూలీలకు అందించాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారాలపై కలెక్టర్‌తో మంత్రి సురేఖ చర్చించారు. మృతులతో పాటు క్షతగాత్రులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం, ఇతర వెసులబాట్లు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షతగ్రాత్రుల కోరిక మేరకు వారికి ఇష్టమున్న చోటే వైద్య సౌకర్యం పొందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తీవ్రంగా గాయపడి ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్వరూ ప ఆరోగ్య పరిస్థితిని మంత్రి ఆరా తీశారు. సూపరింటెండెంట్ కిశోర్‌తో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.


# పార్లమెంటులో 16 బిల్లులు

- రేపటి నుంచి సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- రాజకీయ పార్టీలు సహకరించాలని కోరిన స్పీకర్

అక్షరదర్బార్, న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు (శుక్రవారం) ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల్లో కీలకమైన వక్ఫ్ బిల్లుతోపాటు 16 బిల్లులను ప్రవేశపెడుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇవాళ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. స్పీకర్ ఓం బిర్లా తోపాటు మంత్రులు, ఫ్లోర్ లీడర్లు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా బడ్జెట్ సెషన్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లుల జాబితాను విపక్ష ఎంపీలకు అందజేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని స్పీకర్ అభ్యర్థించారు.

# కాంగ్రెస్ పార్టీవి 420 హామీలు

- గాంధీ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్
- మానిఫెస్టో కమిటి చైర్మన్ గా మంథని ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

అక్షర దర్బార్, కాటారం: అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను అమలు చేయకుండా 420రోజులు గడిపేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో మేరకు మోసపూరిత మాటలతో పాలన చేస్తున్న రేవంత్ సర్కార్ కు కళ్లు తెరిపించాలని కోరుతూ గురువారం మంథని పట్టణంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కార్మికులు, కర్షకులు, రైతులు ఎవరూ బాగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ప్రజలను నమ్మించి 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే గడ్డ మీద నుంచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని గాంధీని వేడుకుంటున్నానని అన్నారు. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరున రైతుకూలీలకు రూ.12 వేలు అందిస్తామని చెప్పి మళ్లీ మోసం చేసిండ్లన్నారు. మానిఫెస్టోను తానే తయారు చేస్తున్నానని గొప్పలు చెప్పిన మంథని ఎమ్మెల్యే 420 పథకాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యల తెలంగాణగా మార్చారని, 420 హామీల పుణ్యాన 410మంది రైతులు, వంద మంది ఆటో డ్రైవర్లు 35మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోగా 55మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని వాపోయారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో పెట్టిన పథకంలో లబ్ధిదారు కనీసం 20రోజులు ఉపాధి పనికి వెళ్లాలని నిబంధనలు పెట్టి గ్రామానికి 20నుంచి 30మందిని మాత్రమే ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఓట్ల కోసం నోట్ల కట్టలతో వచ్చే మంథని ఎమ్మెల్యే నీతిని సమాజం, ప్రజలు గమనించాలని, మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పోరాటం చేస్తామని, ఎన్ని కుట్రలు, కేసులు పెట్టినా తాము వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



రికార్డులను పరిశీలిస్తున్న కమిషన్ అశ్విని

# నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

అక్షరదర్బార్, హన్మకొండ: భవన నిర్మాణదారులు నిర్దేశిత నిబంధనలు పాటిస్తేనే అనుమతుల మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో లే అవుట్ల ఏర్పాటు బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో వాటికి అనుమతుల మంజూరు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా లే ఔట్ అనుమతుల జారీ కోసం అమ్మవారిపేట, మడికొండ ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం వడ్డేపల్లి ప్రాంతంలో కమిషనర్ సమాచారాన్ని ధృవీకరించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో నిర్మాణాలు చేపట్టే వారు ఖచ్చితంగా చట్టంలో పేర్కొన్న నిబంధనలు పాటిస్తేనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఎర్షాద్, రజిత తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో

# భూపాలపల్లి విద్యార్థుల ప్రతిభ

## సన్మానించిన ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఇటీవల బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సైక్లింగ్ పోటీలో విజేతలు కందికట్ల వైష్ణవి, ఈరవేణి అంజలి, ఎండీ రుజ్దా నైమా, గన్నంపల్లి హాసినిని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి సైకిల్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి విద్యార్థులకు సరైన సైకిళ్ళు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి అవసరమైన సైకిళ్లను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమకూరుస్తానని హామీ ఇచ్చారు. సైక్లింగ్ టీం కోచ్ కూస మమతను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ చాగంటి ఆనంద్, కోశాధికారి సాంబరాజు తదితరులు ఉన్నారు.

## కుష్టు రహిత సమాజానికి

# కృషి చేయాలి

## డా.రూబీనా,రెహమాన్



అక్షర దర్బార్ భీమదేవరపల్లి : కుష్టు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రూబీ నా, రెహమాన్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శరీరం పై స్పర్శ లేని మచ్చలు, రాగిరంగు పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరములు, కాళ్లు.. చేతుల కండరాల్లో బలహీనత, చేతులు పాదాలు నరాల్లో తిమ్మిర్లు, నొప్పిగా అనిపించని పండ్లు చేతులలో, పాదాలలో ఉండటం తదితర లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారితో పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. అలాగే జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల దినోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మోహన్ స్వరూప శ్యామల స్వరూప రాణి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# 5న రాష్ట్ర కేబినెట్ !

- 7న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫిబ్రవరి 5వ తేదీన రాష్ట్ర కేబినెట్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే పూర్తయిన నేపథ్యంలో ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందనుంది. ఈ అంశంపై చర్చించేందుకు మంత్రివర్గం భేటీకానుంది. కేబినెట్ ఆమోదం తర్వాత ఫిబ్రవరి 7న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. ఇందులో రిజర్వేషన్ల పెంపు అంశాన్ని చర్చకు పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. బిల్లు ఆమోదం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.

# అమృతమ్మకు నివాళులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

అక్షరదర్బార్, పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు అత్తగారు గుండారపు అమృతమ్మ దశదినకర్మ గురువారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం శ్రీనగర్ ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, డిస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద నాగేశ్వరరావు, ఆర్డీఎఫ్ విద్యాసంస్థల అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్ రావు హాజరై గుండారపు అమృతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్త మాటల కాంగ్రెస్...

## బీఆర్ఎస్ నేత చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చ కుండా ఉత్త మాటలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ అని పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాలు అందించకుండా మాయమాటలు చెబుతుందని విమర్శించారు. జనవరి 26 న ప్రతి ఒక్కరికి రైతు భరోసా డబ్బులు పడుతున్నాయని తెలిపి డబ్బులు మండలానికి ఒక గ్రామం చొప్పున వేసి మిగతా గ్రామాలకు పంగనామాలు పెట్టారని అన్నారు. ప్రజల దృష్టిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఫెయిల్యూర్ అయిందని విమర్శించారు. రైతులకు ఆశపెట్టి అవస్థలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బిఆర్ఎస్ నాయకులను గెలిపిస్తారని అన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేత 420 హామీలను అమలు చేసే తెలివి వారికి ఇవ్వాలని విన్నవిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఆ పార్టీ నేతలు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూపాలపల్లి అర్బన్ కమిటీ అధ్యక్షులు కటకం జనార్ధన్ మాట్లాడుతూ ఎన్నికల్లో మోస పూరిత హామీలు ఇచ్చి నెరవేర్చకుండా ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు.

### భీమదేవరపల్లిలో..

అక్షర దర్బార్, భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. అధికారం చేపట్టి 420 రోజులు గడిచినా హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండల సురేందర్, మాజీ జెడ్పిటిసి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# క్రషర్ లీజు భూములకు రైతు భరోసా వర్తించేనా?

- గత ప్రభుత్వంలో రైతుబంధు అమలు
- కొన్నేళ్లుగా సాగు చేయకుండా క్రషర్లకు లీజుకిస్తున్న రైతులు

అక్షర దర్బార్, శాయంపేట : వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా పథకం కింద నిధులు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యం కానీ భూములు రాళ్లు, గుట్టలు, మైనింగ్ భూములకు, నాలా కన్వర్షన్ రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తించదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో క్రషర్లు, క్వారీల చుట్టూ ఎంతో మంది రైతులకు వ్యవసాయ భూములు ఉన్నాయి. క్రషర్ యజమానులు సదరు భూములను స్టోన్ మెటీరియల్, ఇసుక డంప్ కోసం చుట్టుపక్కల రైతుల భూములను లీజుకు తీసుకున్నట్టు సమాచారం. అలాంటి భూములకు గత ప్రభుత్వంలో రైతుబంధు పొందినట్టు సమాచారం. మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి భూములకు రైతు భరోసా వర్తించదని అధికారులు చెబుతున్నప్పటికీ క్రషర్ యజమానులు లీజుకు తీసుకున్న భూములకు రైతు భరోసా వర్తింపజేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.



# 75 క్వార్టర్లకు తాళాలు

- 157 క్వార్టర్లను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులు
- ముందుగా ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన సింగరేణి ఉద్యోగులకు నోటీసులు
- పూర్తిస్థాయి లెక్కలు తేల్చే పనిలో అధికారులు నిమగ్నం
- రెండు బృందాలతో కొనసాగుతున్న క్వార్టర్ల తనిఖీలు
- ఒత్తిడిలకు తలోగ్గని భూపాలపల్లి సింగరేణి ఉన్నతాధికారులు
- అద్దెకిచ్చిన ఉద్యోగుల్లో గుబులు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: సింగరేణి సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకిచ్చిన క్వార్టర్ల లెక్కలు పూర్తిస్థాయిలో తేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకోసం రెండు తనిఖీ బృందాలను నియమించారు ఈ రెండు తనిఖీ బృందాలు రోజు వారిగా క్రమిస్తూ తనిఖీలు చేస్తున్నాయి. భూపాలపల్లి ఏరియా ఉన్నతాధికారులు కూడా తనిఖీల ప్రక్రియను నిశితంగా గమనిస్తున్నారు. ఎలాంటి ఒత్తిడిలకు తలోగ్గడం లేదు

### 462 క్వార్టర్ల తనిఖీ పూర్తి

భూపాలపల్లి ఏరియాలో ఎవరెవరు అద్దెకి ఇచ్చారు అనే విషయమై తనిఖీ కొనసాగుతుంది గురువారం వరకు 462 క్వార్టర్లను తనిఖీ బృందాలు తనిఖీ చేశారు.

### 157 క్వార్టర్లను అద్దెకు ఇచ్చారు

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి క్వార్టర్ల తనిఖీ కొనసాగుతుంది 157 క్వార్టర్లను సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన వాటిని అద్దెకు ఇచ్చినట్లు ప్రత్యేక బృందాలు జరిపిన తనిఖీల్లో వెల్లడయింది అద్దెకిచ్చిన 157 క్వార్టర్లలో 124 క్వార్టర్లను. తోటి సింగరేణి ఉద్యోగులు అద్దెకు ఉంటుండగా, మిగతా 33 క్వార్టర్లలో సింగరేణియేతరులకు సింగరేణి ఉద్యోగులు తమకు కేటాయించిన వాటిని అద్దెకిచ్చారు మరో 75 క్వార్టర్లకు తాళాలు వేసి తనిఖీ బృందాలకు దర్శనమిచ్చాయి. ఇందులో కొందరు కేటాయించిన వారే ఉంటూ పనుల మీద ఇతర ఊర్లకు వెళ్ళిన సింగరేణి ఉద్యోగులు ఉంటే, మరికొందరు అద్దెకు ఉండి తనిఖీ బృందాలు వస్తున్న విషయాన్ని ముందే పసిగట్టి తాళాలు వేసి బయటికి వెళ్లి పోయినట్లు సమాచారం.

### ముందుగా ఉద్యోగులకు నోటీసులు

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు ప్రైవేటు వారికి ఇచ్చిన క్వార్టర్లపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగా సింగరేణియేతరులకు 33 క్వార్టర్లను అద్దెకు ఇచ్చిన సింగరేణి ఉద్యోగులకు ముందుగా నోటీసులు అందజేస్తున్నారు. సదరు ఉద్యోగులకు నెలకు రూ. 1500 పీనల్ రెంట్ సింగరేణి యాజమాన్యం కట్ చేయనుంది. రెండవ విడుతలో సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్లను అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగులకు సైతం నోటీసులు యాజమాన్యం జారీ చేయనున్నట్లు సమాచారం.

### రెండు బృందాలతో కొనసాగుతున్న తనిఖీలు

సింగరేణి ఉద్యోగుల నివాసార్థం సింగరేణి సంస్థ నిర్మించి ఇచ్చిన క్వార్టర్లను సదరు సింగరేణి ఉద్యోగి కుటుంబ సభ్యులే నివాసం ఉండాలని నిబంధన ఉంది. ఇందుకు విరుద్ధంగా కొందరు సింగరేణి ఉద్యోగులు తమకు సంస్థ కేటాయించిన క్వార్టర్లను తోటి సింగరేణి ఉద్యోగులతో పాటు, సింగరేణియేతరులకు కూడా క్వార్టర్లను అద్దెకు ఇచ్చారు. ఈ విషయమై అక్షర దర్బార్ లో వరుస కథనాలకు స్పందించిన భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు రెండు తనిఖీ బృందాలను నియమించి క్వార్టర్లను పకడ్బందీగా తనిఖీ చేయిస్తున్నారు.ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

### గనుల వద్ద నోటీసు బోర్డు

సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన క్వార్టర్లను సింగరేణి ఉద్యోగులకు అదేవిధంగా ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇవ్వవద్దని ఎవరికైతే సంస్థ కేటాయించిందో ఆ ఉద్యోగులు మాత్రమే క్వార్టర్లలో నివాసం ఉండాలని యాజమాన్యం సూచించింది. అద్దెకివ్వడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు భూపాలపల్లి ఏరియా జీఎం దృష్టికి వచ్చినట్లు నోటీసు బోర్డులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సంస్థాపరమైన చర్యలు ఉంటాయని అందులో యాజమాన్యం పేర్కొంది.

### అద్దెకిచ్చిన సింగరేణి ఉద్యోగుల్లో గుబులు

సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తమకు సంస్థ కేటాయించిన సింగరేణి క్వార్టర్లను తాము నివాసం ఉండకుండా ఇతరులకు అద్దెకు ఇచ్చిన సింగరేణి ఉద్యోగులకు గుబులు పట్టుకుంది. ఈ విషయాన్ని భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నతాధికారులు సీరియస్ తీసుకోవడంతో సదరు ఉద్యోగుల పాచికలు పారే అవకాశము లేకుండా పోయింది. తమకు కేటాయించిన క్వార్టర్స్ లో వచ్చి నివాసము ఉండుట లేకుంటే క్వార్టర్ సంస్థకు అప్పగించి సంస్థ ఇచ్చే హెచ్ఆర్ఏను తీసుకోవడం ఈ రెండే మార్గాలు ఉన్నాయి.

### పుకార్లు నిజమేనా?

భూపాలపల్లి ఏరియాలో కొందరు సింగరేణి ఉద్యోగులకు రెండు క్వార్టర్లు కూడా ఉన్నాయని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఒక సింగరేణి ఉద్యోగికి ముందుగా క్వార్టర్ సంస్థ కేటాయిస్తుంది. సదరు ఉద్యోగి బెటర్మెంట్ కోసము దరఖాస్తు చేసుకొని కౌన్సిలింగ్ హాజరై మరో క్వార్టర్ ని తీసుకుంటాడు ముందుగా తీసుకున్న క్వార్టర్ ఎక్కువ సామాగ్రి ఉందనో, లేదా ఫంక్షన్ ఉందనో జాప్యం చేసి తదనంతరం ఆ క్వార్టర్ ను సంస్థకు అప్పగించకుండా నలుగురు ఐదుగురు ఉన్నారని భూపాలపల్లి ఏరియా కార్మిక వర్గంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇదే కాకుండా బదిలీ అయిన కొందరు సింగరేణి ఉద్యోగులు కూడా ఇక్కడ క్వార్టర్ ఖాళీ చేయకుండా ఉండి అద్దెకించుకొని, బదిలీ అయి వెళ్లిన ఏరియాలో కూడా మరో క్వార్టర్ తీసుకున్నవారు ఉన్నారని కార్మిక వర్గంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ పుకార్ల నిజ నిజాలు తేలాలంటే ఈ విషయమై కూడా సింగరేణి అధికారులు దృష్టి సారించాల్సిందే.

### ఉద్యోగులకు నోటీసులు ఇస్తున్నాం

#### భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి మారుతి

భూపాలపల్లి ఏరియాలో సంస్థ కేటాయించిన క్వార్టర్లను ముందుగా ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన ఉద్యోగులకు నోటీసులు ఇస్తున్నాం. తదనంతరం మిగతా వారికి ఇస్తాం. అవసరమైతే అద్దెకిచ్చిన క్వార్టర్లకు విద్యుత్తు నీటి సరఫరాలు నిలిపివేస్తాం. తాళాలు వేసి ఉన్న 75 క్వార్టర్లను ఎవరికి కేటాయించారు అనే విషయమై సంస్థ పరమైన విచారణ చేపడతాం. వాటిలో మరి కొన్నిసార్లు ఆకస్మిక తనిఖీలు కూడా చేపిస్తాం. ఇంకా క్వార్టర్ల తనిఖీలు కొనసాగుతూనే ఉంది.

# బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా బి. శ్రీనివాస్ గురువారం సాయంత్రం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పని చేసిన కమీషనర్ టి.రాజేశ్వర్ వరంగల్ నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. అనంతరం కమిషనర్ శ్రీనివాస్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

## టీయూసీఐ డిమాండ్

అక్షర దర్బార్ మహబూబాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి బిల్ల కంటి సూర్యం, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్పపల్లి వెంకన్న డిమాండ్ చేశారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మహబూబాబాద్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మేనేజర్ శ్రీధర్ కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు తీర్పులు చెప్పినప్పటికీ నేటికీ అమలు చేయడం లేదని వాపోయారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెలా 10న ఇస్తూ రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏర్పుల మహేందర్, రాష్ట్ర నాయకులు రాములాల్, పుచ్చకాయల శ్రీనివాస్, ఉపేందర్, సోమయ్య, చిన్న యాకయ్య పాల్గొన్నారు.